సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను మా ప్రతినిధి ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
91829 05602
నంబర్‌లో సంప్రదించండి

క్లుప్తంగా

బాలికా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సునీత తదితరులు

సీతంపేట: బేటీ బచావో.. బేటీ పడావో పథకం వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుతున్నారని విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కార్యదర్శి బి.హరి తెలిపారు. చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్, ఏపీ ప్రొ చైల్డ్ గ్రూప్, విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సంయుక్తంగా రూపొందించిన పోస్టర్‌ను బుధవారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం.సునీత అక్కయ్యపాలెంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టం గురించి, బాలికల ఉన్నత విద్య ఆవశ్యకత, లైంగిక నేరాలను బాలికలు ఎలా ఎదుర్కోవాలి తదితర అంశాలను ఒకే పోస్టర్‌లో చక్కగా వివరించాలని అభినందించారు. కార్యక్రమంలో కెన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పి.సంతోష్, ఆదర్శ ఇంటి పనివారల సంఘం అధ్యక్షులు పి.వెంకటలక్ష్మి, చైతన్య స్రవంతి డైరక్టర్ ఎం.మాలిని పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ మీరొద్దు



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ భాస్కరరావు

సీతమ్మధార: వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు తప్పనిసరిగా వెంట ఉండాలని ద్వారకా ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.వి.భాస్కరరావు అన్నారు. బుధవారం స్టేషన్ పరిధిలోని గురుద్వారా, బాలయ్యశాస్త్రి లేఅవుట్, నేషనల్ హైవే తదితర ప్రాంతాల జంక్షన్‌లో ఆటో డ్రైవర్లకు ద్వారకా పోలీసులు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క డ్రైవర్ యూనిఫారం ధరించాలని, మద్యం తాగి ఆటో నడపరాదని సూచించారు. అతి వేగంగా ఆటోలు నడపరాదని, అతిగా లోడ్ ఎక్కించ వద్దని చెప్పారు. సిగ్నల్ వద్ద రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన కథా కచేరి

సీతంపేట: సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ ప్రిజమ్ కళాశాలలో కథా కచేరి జరిగింది. ఈ సందర్భంగా కథా రతయితలు చదివిన కథలు అందరినీ అలరించాయి. సంస్థ అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ కథలు శిల్ప భరితంగా రచయిత ఉద్దేశాన్ని చెప్పి మానవీయ విలువలకు పెద్దపీట వేసే రచనలు కావాలన్నారు. రచయితలు కె.జి.వేణు, మేడా మస్తాన్‌రెడ్డి, భాగవతుల సత్యనారాయణ, ఉప్పల అప్పలరాజు, రాతతాత, కిత్తూరి రమణ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE
VI ADDL. SENIOR CIVIL JUDGE
AT: VISAKHAPATNAM
E.P.94/2023 in O.S.377/2019

Between:
Kasireddy Bhaskara Rao (died) & 3 others ...D.Hrs/Plaintiffs
And
Bolem Akkanna Patrudu ...J.Dr/Defendant

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని తేది. 12-02-2024న వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేది. 12-02-2024 ఉదయం గం॥10.30 ని॥ల నుండి సా॥5.00గం॥ల మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొన దలచిన ఆసక్తిగలవారు పై తేదిన, పై తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of site measuring an extent of 104 Sq. Yds or 86.957 Sq. Mts towards southern part of MIG Plot No.255 together with an RCC slabbed house consisting of ground, first and second floors bearing D.No.50-53-4/4, Old Asst. No. 46500/4531, New Asst. No. 1086100108 covered by R.S. No. 6 part of Resapuvanipalem Village, situated at TPT Colony, Seethammadhara North, Extension Layout, Visakhapatnam-13 within the limits of G.V.M.C. and Joint Sub-Registrar's Office, Visakhapatnam, which is bounded as follows: East: Compound wall of others, South: Apartment, West: Road, North: House bearing D.No.50-53-4/3 belongs to vendor K.Lakshmi Narasamma

DHR Value	: Rs.60,00,000/-
Amin Value	: Rs.90,00,000/-
Market Value	: Rs.80,00,000/-
J.Dr Value	: Not furnished
E.P. Value	: Rs.37,53,263/-

P. RAMJI & P.(M) HEMALATHA
Advocates, Visakhapatnam. Cell: 9848163349

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ నార్త్
8309817091

‘ఆరోగ్య సురక్ష’.. పేదలకు రక్ష

- డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు
- 54, 53, 45 వార్డుల్లో ఉచిత వైద్య శిబిరాలు
- ప్రజల నుంచి విశేష స్పందన



భవానీ గార్డెన్స్‌లో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు



శివనగర్ శిబిరంలో వైద్య పరీక్షల వివరాలు తెలుసుకుంటున్న 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ



45వ వార్డు శిబిరంలో మందుల కిట్‌ను అందజేస్తున్న పైడి రమణ



సింహగిరి కాలనీ శిబిరంలో బీపీ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కంచరపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల వైద్యానికి భరోసా ఇస్తోందని డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు అన్నారు. రెండో విడతలో భాగంగా బుధవారం 54వ వార్డు ఐటీఐ జంక్షన్ భవానీ గార్డెన్స్‌లోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(యూపీహెచ్‌సీ)లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. డీఎస్ఎంవో అధికారి డాక్టర్ సత్యవేణి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పనిచేస్తున్నారని చెప్పారు.

సుమారు 195 మంది రోగులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శాంతి తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోన్–5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, పబ్లిక్ హెల్త్ ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎ.సునీల్‌కుమార్, ఏపీడీ అధికారులు పద్మావతి, మణి, శివాజీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గవర నాయుడు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, ఏఎస్ఎంలు, ఆశా వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

వైద్యం మరింత చేరువ

మర్రిపాలెం: రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యాన్ని మరింత చేరువ చేస్తున్నారని జీవీఎంసీ 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ అన్నారు. వార్డులోని మర్రిపాలెం శివనగర్ డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య శిబిరాన్ని పరిశీలించి, వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ వైద్యం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా ఉండాలని, ప్రజల చెంతకే వైద్య సేవలను చేరుస్తున్నారన్నారు. ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా అందంజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బర్కత్ అలీ కోరారు.

450 మందికి వైద్య సేవలు

సాధారణ వైద్యం, డెర్మటాలజీ, నేత్ర, ఆర్థోపెడిక్, డెంటల్ వంటి స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని స్థానికులకు వైద్య సేవలు అందించారు. మొత్తంగా 450 మందికి పైగా రోగులు వైద్య సేవలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నేత్ర వైద్యం కోసం ఒకరిని రిఫరల్ చేశారు. అనంతరం డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరారవు, డీపీఎంవో ఉమావతి, పలువురు వైద్య శాఖ అధికారులు మెడికల్ క్యాంప్‌ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలిచ్చారు.

కొండవాలు ప్రజలకు వైద్య సేవలు

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డు నరసింహనగర్–3 సచివాలయం (253) పరిధి కొండవాలు ప్రాంత ప్రజలకు చేరువగా సింహగిరి కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. జీవీఎంసీ సీవో రమణి, సిబ్బందితో కలిసి వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ ఈ క్యాంప్‌ను ప్రారంభించారు. జనరల్ మెడిసిన్, గైనిక్, ఆర్థోపెడిక్, ఆప్తాల్మలజీ, డెంటల్ మొదలైన స్పెషాలిటీ వైద్యులు ప్రజలకు సేవలందించారు. మొత్తం 390 మంది వివిధ వైద్య సేవలందుకున్నారు. డాక్టర్ మనోజ్ (యూపీహెచ్‌సీ–మెడికల్ ఆఫీసర్), డాక్టర్ పద్మశ్రీ (గైనకాలజిస్ట్), డాక్టర్ ఠాగూర్(జనరల్ సర్జన్), డాక్టర్ మహేష్(లాస్య డెంటల్), జి.ఎస్.ఎస్.రత్నం(ఆప్తాల్మలజిస్ట్), నరసింహనగర్ యూపీహెచ్‌సీ సిబ్బంది, 253 సచివాలయ సిబ్బంది, బాబూరావు, రాజు యాదవ్, నాయుడు, నేపాల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు బాగున్నాయి



నాకు చర్మ సంబంధిత వ్యాధి వచ్చింది. ప్రైవేట్ క్లినిక్‌లో చూపించుకున్నా. చాలా డబ్బులు ఖర్చు చేశాను. నయం కాలేదు. ఇక్కడ బాగా చూస్తున్నారని తెలిసి వైద్య శిబిరానికి వచ్చాను. నా సమస్యను డాక్టర్ వివరించి చెప్పారు. చికిత్స చేసి ఉచితంగా మందులు ఇచ్చారు. నా వ్యాధి ఇక్కడ నయమవుతుందని భావిస్తున్నాను.
– లలిత, ఎన్ఏడీ ప్రాంతం

ఉచిత వైద్యం ఆనందదాయకం



గతంలో ఏ అనారోగ్య సమస్య వచ్చినా కుటుంబ సభ్యులను ప్రైవేటు ఆస్పత్రుల చుట్టూ తిప్పేవాళ్లం. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నేడు మా ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి, వైద్య పరీక్షలు చేయడం, మందులు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది.
– గోపినాథ్, ఐటీఐ జంక్షన్, 54వ వార్డు

వైద్య శిబిరాలతో మేలు



గతంలో వైద్యం కోసం చాలా దూరం వెళ్లే వాళ్లం. సమయం, డబ్బు ఖర్చయ్యేది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మా చెంతకే వైద్య సేవలు తీసుకురావడంతో ఎంతో మేలు జరుగుతోంది. మెడికల్ క్యాంపులు నిర్వహించి, ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేయడం చాలా బాగుంది.
– యల్లపు పైడిరాజు, సింహగిరి కాలనీ, 45వ వార్డు

దామాషా ప్రకారం వెలమలకు సీట్లు కేటాయించాలి



మాట్లాడుతున్న లగుడు గోవిందరావు

సీతంపేట: రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం వెలమ సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లగుడు గోవిందరావు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీతంపేట మెయిన్ రోడ్‌లోని ఒక హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్రలో 50 లక్షలకు పైగా ఉన్న వెలమ సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యమివ్వాలని కోరారు. విజయనగరం, విశాఖపట్నం పార్లమెంట్ స్థానాలను కాపు సామాజిక వర్గానికి కేటాయించడంపై వైఎస్సార్‌సీపీ పునరాలోచించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘానికి విశాఖలో రెండు ఎకరాల స్థలం కేటాయించాలని, వెలమ సామాజిక వర్గాన్ని బీసీ ‘డి’ జాబితా నుంచి బీసీ ‘ఏ’ జాబితాలోకి మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల సత్యం, వివిధ జిల్లాల, రాష్ట్ర స్థాయి నాయకులు బర్ల పైడం నాయుడు, పెదిరెడ్ల శ్రీనివాస్, లగుడు శ్రీనివాస్, పి.మల్లయ్య దొర, బోదంకి రమణ, మంత్రబుడ్డి అనంతకుమార్, కరక రమణ, కొరిపల్లి పరశునాయుడు, మరిశర్ల కిషోర్‌కుమార్, తెంటు రామారావు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ పనుల పరిశీలన



సబ్ స్టేషన్ పనులను పరిశీలిస్తున్న కె.కె.రాజు

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు అక్కయ్యపాలెం ఎన్జీజీవోస్ కాలనీలో జాతీయ రహదారిని ఆనుకొని గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న కంటైనర్ సబ్ స్టేషన్ పనులను బుధవారం వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు పరిశీలించారు. జోన్–1 డీఈ సింహాచలం నాయుడు సబ్ స్టేషన్ పనులను ఆయనకు వివరించారు. ఏడీఈ విద్యాసాగర్, ఏఈ రామిరెడ్డి, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, జేసీఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, వార్డు నాయకులు బొడ్డేటి కిరణ్, రవిబాబు, పాండవ శ్రీను, రేవతిరావు, శేషు, అమ్మాజి, శ్యామల, హరి పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిరావాలని పిలుపు



51వ వార్డులో మాట్లాడుతున్న కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ



49వ వార్డు శ్రేణులతో మాట్లాడుతున్న అల్లు శంకరరావు

మర్రిపాలెం: ఈ నెల 27న భీమిలిలో జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పిలుపునిచ్చారు. వార్డులోని 289 వుడా కాలనీ సచివాలయంలో గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని అన్ని సచివాలయాల వలంటీర్లు, సిబ్బంది, పార్టీ నాయకులు, గృహసారథులు, పార్టీ అభిమానులు తరలివచ్చి సీఎం సభను జయప్రదం చేయాలని కోరారు.

జగనన్న సభను విజయవంతం చేద్దాం

మురళీనగర్: రాష్ట్రాన్ని సంక్షేమ రాజ్యంగా నడిపిస్తున్న జగనన్న సమావేశానికి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 48, 49, 50 వార్డుల మండల కన్వీనర్ అల్లు శంకరరావు కోరారు. ఈ నెల 27న భీమిలి నియోజకవర్గం సంగివలసలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్ల వివరాలను తెలిపేందుకు 49వ వార్డు కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ పార్టీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సీఎం సమావేశానికి హాజరు కావాలన్నారు. వార్డులోని 279, 280, 283, 285 సచివాలయాల అధ్యక్షులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, గృహసారథులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లతో ఆయన చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర భట్రాజుల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.రవికుమార్, విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐ.రవికుమార్, మండల జేసీఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.చంద్రమౌళి, సోమేశ్వర దేవస్థానం చైర్మన్ ఎస్.వెంకటరావు, ఆలయ ధర్మకర్త సీహెచ్ శ్యామల, సచివాలయ అధ్యక్షులు జి.వెంకటరావు, ఎం.హరి, వి.కమల కుమారి, కె.రామారెడ్డి, బి.శంకుతల, బి.శివరామ ప్రసాద్, బి.శంకర్, కె.మున్నా, సీహెచ్.శ్రీను, ఎస్.శ్రీను, ఎస్.రమేష్, ఎస్.పాండు, సీహెచ్.సింగ్, మహిళా నాయకులు కె.మంగ, డి.లక్ష్మి, భూలక్ష్మి, కనక, ఐ.పూర్ణ, ఆర్.వరలక్ష్మి, ఎస్.వెంకలక్ష్మి పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోండి

సీతంపేట: రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించడం బాధాకరమని సెయిల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆడారి నాగరాజు అన్నారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన సెయిల్ వ్యవస్థాక దినోత్సవ సభలో ఆయన మాట్లాడారు. సెయిల్ ఉన్నతికి పాటుపడిన ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోవాలన్నారు. 2012 నుంచి బాకీ పడిన హెచ్ఆర్ఏ ఏరియర్స్, అవుట్ పేషెంట్ మెడిక్లెయిమ్ రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఆంధ్రాజు నారాయణరావు మాట్లాడుతూ ఈపీఎఫ్–95 కంట్రిబ్యూషన్ ఉద్యోగి చివరి జీతం పరిగణలోనికి తీసుకుని నిర్ధారణ చేయాలన్నారు. సంఘ సభ్యులు సి.వి.ధర్మారావు, డి.ఆర్.మోహన్ రావు, ఎస్.విశ్వేశ్వరరావు, జీవీ చారి, పి.జయలక్ష్మి, ఎన్.సింహాచలం, యు.త్యాగరాజు పాల్గొన్నారు.

ఎరుకుమాంబ అమ్మవారికి జలాభిషేకం

సీతమ్మధార: జీవీఎంసీ 27వ వార్డు దొండపర్తిలో వెలసిన ఎరుకుమాంబ అమ్మవారికి బుధవారం భక్తులు జలాభిషేకం చేశారు. ఆలయ ఈవో జి.వి.రమాబాయి ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి అర్చకులు శ్రీనివాస్ పంచామృతాభిషేకం, పాలాభిషేకం, భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పసుపు నీటితో భక్తులు జలాభిషేకం చేశారు. నూతన చీర, పలు రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

బుల్లయ్య కళాశాలను సందర్శించిన కోస్ట్ గార్డ్స్



బుల్లయ్య కాలేజీ విద్యార్థులతో కోస్ట్ గార్డ్ బృందం

సీతంపేట: కోస్ట్ గార్డ్ 48వ రైజింగ్ డేలో భాగంగా బుధవారం ఐసీజీ జిల్లా నుంచి హైచ్‌క్యూ–6 (ఏపీ) బృందం డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాలను సందర్శించింది. కళాశాల విద్యార్థులతో బృంద సభ్యులు ముచ్చటించారు. ఇండియన్ కోస్ట్ గార్డ్, దేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షించడంలో కోస్ట్ గార్డ్ పాత్ర, ఐసీజీ వ్యయం రక్షమాహ చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు.

రూ.29.70 లక్షలతో బీటీ రోడ్లు



శాంతిపురంలో శంకుస్థాపన చేస్తున్న మేయర్ హరివెంకటకుమారి, సమన్వయకర్త కె.కె.రాజు



14వ వార్డులో శంకుస్థాపన శంకుస్థాపన చేస్తున్న కె.కె.రాజు, అనిల్‌కుమార్‌రాజు

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు శాంతిపురంలో రూ. 29.70 లక్షలతో బీటీ రోడ్లు, పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. శాంతిపురంలో బుధవారం ముఖ్య అతిథులు మేయర్ గొలగాని హరివెంకటకుమారి, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాస రాజు, ఏఈ నిహారిక, జేసీఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, 26వ వార్డు నాయకులు బొడ్డేటి కిరణ్, పాండవ శ్రీను, రేవతిరావు, శేషు, అమ్మాజి, శ్యామల, హరి, విజయ్ పాల్, ఫరూఖ్, రమాదేవి, సుశీల, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సీతమ్మధార: జీవీఎంసీ 14వ వార్డు 1086111 సచివాలయం పరిధి సీతమ్మధార సృజని పార్కు వద్ద పలు అభివృద్ధి పనులకు బుధవారం కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ నిధులు రూ.20 లక్షలతో బీటీ రోడ్లు, కాలువలు వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరింత అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఉత్తర నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. పార్కులు, రోడ్లు, సచివాలయాలు, కాలువలు, సామాజిక భవనాలు, డ్రైనేజీలు, నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరావు, జేసీ నాయకులు కర్రి మురళీకృష్ణారెడ్డి, ప్రవీణ్‌వర్మ, సత్యనారాయణ, సెక్యూరిటీ శ్రీను, లింగేశ్వరరావు, అసోసియేషన్ పెద్దలు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్రా’తో యువతకు ప్రోత్సాహం



గాలిలోకి బెలూన్లు వదిలి నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభిస్తున్న కె.కె.రాజు

తాటిచెట్లపాలెం: క్రీడల్లో యువత అంతర్జాతీయంగా రాణించాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలకు శ్రీకారం చుట్టారని వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు అన్నారు. కైలాసపురంలోని డీఎల్‌బీ కల్యాణ మండపంలో బుధవారం ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారన్నారు. క్రీడల్లో రాణించే వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించేలా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అఖిల, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, డీఈ భరణికుమార్, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, పి.ఉషశ్రీ, రెయ్యి వెంకటరమణ, కె.వి.ఎన్.శశికళ, కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, పార్టీ నాయకులు బులుసు జగదీష్, పేడాడ రమణికుమారి, నీలి రవి, ఆళ్ల శివగణేష్, కృష్ణారావు మాస్టర్, అంబటి శైలేష్ పాల్గొన్నారు.

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా స్పెషల్ రైళ్లు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఎర్నాకుళం – బ్రహ్మపూర్ – ఎర్నాకుళం మధ్య సాధారణ స్పెషల్ రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి ఓ ప్రకటనలో తెలిపారు.

- ఎర్నాకుళం – బ్రహ్మపూర్ (06087) అన్ రిజర్వ్‌డ్ స్పెషల్ జనవరి 27, ఫిబ్రవరి 3, 10, 17, 24న (శనివారాల్లో) ఎర్నాకుళంలో రాత్రి 11 గంటలకు బయల్దేరి మరుసటిరోజు రాత్రి 11.05 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది.

అక్కడి నుంచి 11.07 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో బ్రహ్మపూర్ – ఎర్నాకుళం (06088) అన్ రిజర్వ్‌డ్ స్పెషల్ జనవరి 29, ఫిబ్రవరి 5, 12, 19, 26న బ్రహ్మపూర్‌లో మధ్యాహ్నం 12.40 గంటలకు బయల్దేరి సాయంత్రం 6.05 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడి నుంచి 6.07 గంటలకు బయల్దేరి మరుసటిరోజు రాత్రి 9.40 గంటలకు ఎర్నాకుళం చేరుకుంటుంది. ఈ రైళ్లు 22 జనరల్ సెకండ్ క్లాస్, 2 సెకండ్ క్లాస్ కం లగేజీ కం దివ్యాంగ కోచ్‌లతో నడుస్తాయి. ప్రయాణికులు ఈ ప్రత్యేక రైళ్ల వినియోగించుకోవాలని వాల్తేర్ డివిజన్ అధికారులు కోరారు.

సొంత గనులతోనే స్టీల్‌ప్లాంట్ బలోపేతం

సీతమ్మధార: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, సొంత గనులు కేటాయించాలని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గొలగాని అప్పారావు డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న 1028వ రోజు దీక్షలో ఆయన మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను భేషరతుగా ఆపాలన్నారు. ప్రభుత్వ రంగంలోనే స్టీల్‌ప్లాంట్ కొనసాగుతుందని నేరుగా ప్రధాని మోదీ ప్రకటన చేయాలన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను విక్రయించేందుకు జీవీఎల్ మోదీ ప్రభుత్వానికి దూతగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దీక్షలో ఎస్.శ్రావణి, కె.కుమారి, కృష్ణారావు, శివ, వెంకటరావు, వరలక్ష్మి పాల్గొన్నారు.

‘గైస్’ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత



ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ, ఇతర అధ్యాపకులతో కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు

మురళీనగర్: రాష్ట్ర సాంకేతిక శాఖ నిర్వహించిన ఫైనల్ ఇయర్ పరీక్షల్లో కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కాలేజీ(గైస్) విద్యార్థులు రికార్డు సృష్టించారు. పాలిటెక్నిక్ డిప్లమా పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. కెమికల్ ఇంజినీరింగ్ డిప్లమా 7వ సెమిస్టర్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. 2020–23 బ్యాచ్ కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు 61 మంది పరీక్షలకు హాజరు కాగా.. 61 మంది ఉత్తీర్ణత సాధించారు. కాలేజీ స్థాపించిన తర్వాత ఇలా నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం ఇదే మొదటిసారని ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకటరమణ, కెమికల్ ఇంజినీరింగ్ విభాగం హెడ్ డాక్టర్ బీవీ లక్ష్మణరావు, అధ్యాపకులు డాక్టర్ ఎం.విజయలక్ష్మి, బి.హేమేంద్ర ప్రదీప్‌కుమార్, ఎల్.గీతిక బుధవారం అభినందించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వైజాగ్ నార్త్
9010810033
Office mail : sakshiadvtvsp@gmail.com